# వెలుతురొస్తుందా?

## మన్నె నరసింహారావు

రాత్రి బాగా ముదిరి పోయింది. వెన్నెల ఎటుచూసినా దేశంలోని ప్రజల మల్లే దిక్కు లేకుండా దీనంగా, హీనంగా ఎక్కడ చూసినా పిక్కటిల్లి పోయి కాస్తూ ఉంది అంతా నాశనమై పోతున్నట్టు సముద్రం హోరు పెడుతూ గోలచేస్తూ ఉంది. సముద్రపు కెర టాలు కాట్లకుక్కలా మీదకు పరిగెత్తు కొస్తూ కర్ర చూపిస్తే ఆగిన కుక్కలా హద్దుమీరి రాకుండా ఆగిపోతున్నాయ్ రాత్రి ఒంటిగంట దాటిపోయింది సముద్రపొడ్డున పడవల ఆవల ఇద్దరు నిశాచరులు "తల్లీపిల్లడు" నిద్ర లేకుండా కూర్చొని ఉన్నారు. పెళ్ళి కాకుండానే, మొగుడు రాకుండానే పాపపు కడుపు చేసుకుందా ఆడది. సృష్టిలో అందరు పుట్టినట్టే ఆ పిల్లడు ఆరేళ్ళ క్రితం ఆమెకు ఇరవై ఏళ్ళప్పుడు పుట్టుకొచ్చాడు. ఆమెకి మొగుడంటూ ఒకడు లేడు. పిల్లడికి తండ్రంటూ ఒకడు లేడు వారికి మరే దిక్కూ లేదు ఉన్నట్టుండి పిల్లడు అడిగాడు "అమ్మా ఇందాక వచ్చిన పెద్దోళ్ళు నిన్ను ఆ పడవల చాటుకి తీస్కెళ్ళింది ఎందుకే?"

"వాళ్లు ఆనందాన్ని, ఆడదాన్ని కొనుక్కొంటారు బాబూ" చెప్పింది తల్లి

"కొనుక్కోవటానికి నువ్వేమన్నా పంచదార చిలకవా? సూగుజీడీవా?" అడిగాడు పిల్లడు.

"వాళ్ళకి పంచదార చిలకల కంటే నేనే తీపి ఎక్కువయ్యా!" చెప్పింది తల్లి.

అయితే ఇక్కడే కొనుక్కో వచ్చుగా? ఆ పడవల చాటున దేనికి?" అడిగాడు పిల్లడు

"కొన్ని పేరాలు చాటున చేస్తేనే మంచిది బాబూ" చెప్పింది తల్లి.



# రెండు జెళ్ల సీత

జంధ్యాల కేశవరావు

పిల్లడు తల్లి ఒళ్ళో తలపెట్టుకొని చుక్కలకేసి చూస్తూ పడుకొన్నాడు. తల్లి కళ్ళల్లో ఉబికిన కన్నీళ్లు చెంపల మీదుగా జారి పిల్లడి మొఖంమీద పడ్తున్నయ్.

పిల్లడు తల్లి కళ్ళల్లోకి చూసి అడిగాడు. "ఎందుకమ్మా ఏడుస్తున్నావ్?"

"మన బ్రతుకుల్లో ఏడుపు తప్ప ఇంకేం మిగిలుంది బాబూ" చెప్పింది తల్లి.

"బాధ కలిగినప్పుడు ఏడుపు వస్తుందని. ఏడుపు వచ్చినప్పుడు దేవుణ్ణి తలచుకోవాలని మా పంతులుగారు చెప్పారే" అన్నాడు పిల్లడు.

"ఆ దేవుడు మనల్నెరగడు బాబూ" అంది తల్లి.

పిల్లడు దూరంగా కనబడుతున్న పట్టణంలోని మేడలవంక చూస్తూ పడుకొన్నాడు. కొంచెంసేపు అలా పడుకొని తల్లిని మళ్ళీ అడిగాడు, "అమ్మా! ఆ కనబడే ఇళ్ళంత పెద్దవి మనకెపుడొస్తాయే?"

"నువ్వు పెద్దాడివై గొప్ప చదువులు చదివి డబ్బులు సంపాదించి అంతకంటే పెద్ద మేడలు కడుదువులేరా!" అంది తల్లి.





"సరేలే! రాత్రిళ్ల నిద్రలేకుండా కూర్చోడం, పగలల్లా నిద్రపోడం, ఇంకా నేనెప్పుడే చదువుకొనేది?" నిష్ఠురంగా అడిగాడు పిల్లడు.

"ఆరిపోయిన బ్రతుకుల్లోకి ఎప్పుడో అప్పుడు వెలుగురాక పోతుందా అని ఎదురుచూస్తున్నాను. ఆ రోజు వచ్చినపుడు నిన్ను తప్పకుండా గొప్పవాణ్ణి చేస్తాలేరా" అంది తల్లి.

"అమ్మా! అపుడు నేను పెద్ద చదువులు చదివి డబ్బు సంపాదించి ఈ దేశానికి రాజునవుతానే" అన్నాడు పిల్లడు.

"అంత ఆశలు మనలాటి వాళ్ళకి ఉండకూడదురా! నువు ఏది సాధించినా, సాధించలేకపోయినా ఒక ఆడదానికి తాళికట్టిన భర్తవి. బిడ్డలకి కన్న తండ్రివి కావాలి" అంది తల్లి.

"నువ్వు చెప్పినట్టే చేస్తానే" అన్నాడు పిల్లడు.

ఇద్దరూ కొంచెంసేపు ఆ ఇసకలో పడి నిద్రపోయారు. బ్రతుకులో వెలుగు కోసం ఎదురుచూసే ఆ చీకటోళ్ళు తూర్పున పలుచగా వెలుగు రేఖలు ఉదయించటంతో లేచి మెల్లగా పట్టణం వైపుకి బయల్దేరారు. ★

(జ్యోతి మినీకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ)

